క్లుప్తంగా

వైభవంగా మంగళగౌరీ వ్రతాలు



కొమ్ముపుట్టుగలో చండీహోమం నిర్వహిస్తున్న పురోహితులు

కవిటి: కొమ్ముపుట్టుగ భూలోకమాత, లోళ్లపుట్టుగ కల్యాణ వేంకటేశ్వర ఆలయాల్లో శ్రావణ మంగళవారం సందర్భంగా మంగళగౌరీవ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొమ్ముపుట్టుగలో లోకకల్యాణార్థం, వర్షాలు సమృద్ధిగా కురియాలని, పాడిపంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ మహిళలు చండీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

భవన నిర్మాణాలు వేగవంతం

- సమన్వయకర్త సాయిరాజ్



సమీక్షలో సాయిరాజ్ తదితరులు

కవిటి: మండలంలోని అన్ని సచివాలయాల్లో ప్రభుత్వ భవన నిర్మాణాలు వేగవంతం చేయాల్సిన బాధ్యత ఉద్యోగుల చిత్తశుద్ధిపైనే ఉందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి.సూర్యనారాయణ అధ్యక్షతన సచివాలయ ఇంజినీర్లు, పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం పూర్తిచేసిన భవనాలు, వివిధ దశల్లో ఉన్న నిర్మాణాల ప్రగతిని మండల ఇంజినీర్ పి.ప్రవీణ్ వివరించారు. కడియాల ప్రకాష్, పి నేతాజీ పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు పంపిణీ



ఎరువులను అందజేస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: స్థానిక పీఏసీఎస్ ద్వారా చైర్మన్ కెల్లి జగన్నాయకులు రైతులు మంగళవారం ఎరువులను పంపిణీ చేశారు. ప్రస్తుతం 20 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. మరో 40 టన్నుల డీఏపీ, 60 టన్నుల యూరియాకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై దృష్టిసారించాలి



విద్యార్థినికి ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న దృశ్యం

సోంపేట: వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులు దృష్టిసారించాలని బారువ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పండి రామకృష్ణ, వైద్యులు దానేటి శ్రీధర్ అన్నారు. ప్రతిభకు పురస్కారం పేరుతో వ్యక్తిత్వ వికాసం- ఉన్నత విద్యావకాశాలు అనే అంశం పై వ్యాస రచన పోటీలు కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎ.ఢిల్లేశ్వరి ప్రథమ స్థానం సాధించింది. ఈమెకు శ్రీధర్ రూ. ఐదు వేలు నగదుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ, ఎంపీడీవో

సోంపేట: బిల్లుల చెల్లింపుల్లో నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ నిమ్మన దాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.వెంకటరమణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్ సహాయంతో, నగదు రహితంగా ఇంటి పన్నులు వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈఓపీఆర్డీ టి.వాసుదేవు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కిట్లు పంపిణీ

పలాస: టెక్కలిపట్నం సెక్టార్-1లోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా పుస్తకాలు, మెడికల్ కిట్లు, బరువు తూనిక మేషన్లను సూపర్‌వైజర్ సీహెచ్ దానమ్మ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. సామగ్రిని సక్రమంగా వినియోగించాలని కార్యకర్తలకు సూచించారు.

మాకన్నపల్లిలో నేత్ర వైద్య శిబిరం

పలాస: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం అవ్వాతాతలకు వరమని సర్పంచ్ ఎస్.దేవయ్య, ఎంపీటీసీ సభ్యుడు కె.ధనరాజు అన్నారు. మాకన్నపల్లి గ్రామంలో మంగళవారం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య నిపుణుడు ఆర్.వెంకటరమణ శిబిరానికి వచ్చిన వారికి పరీక్షలు చేశారు.

వ్యవహారిక భాషకు ఆద్యుడు 'గిడుగు'



టెక్కలి: చాకిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గిడుగు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

వ్యవహారిక భాషకు ఆద్యుడు గిడుగు రామ్మూర్తి పంతులని వక్తలు అన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గిడుగు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుభాషాభివృద్ధికి రామ్మూర్తి పంతులు చేసిన కృషిని కొనియాడారు. కొన్ని పాఠశాలల్లో గిడుగు, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని సంయుక్తగా నిర్వహించారు.



కవిటి: కవిటి పాఠశాలలో చిన్నారుల నృత్య ప్రదర్శన



ఇచ్ఛాపురం: మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రజినీకుమార్‌పాఢి



నందిగాం: వివిధ వేషధారణలో లఖిదాసుపురం విద్యార్థులు



పలాస: సంప్రదా దుస్తుల్లో బ్రాహ్మణతర్లా జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



సంతబొమ్మాళి: గ్రంథాలయంలో గిడుగు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లైబ్రేరియన్ రామకృష్ణ తదితరులు



టెక్కలి: 'అ' ఆకారంలో బోరుభద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు



సోంపేట: బారువ కొత్తూరు పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు



వజ్రపుకొత్తూరు రూరల్: కాశీనగర్ పాఠశాలలో 'అ' ఆకృతిలో చిన్నారులు



మందస: కొత్తపల్లిలో గిడుగు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ తదితరులు



టెక్కలి: తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగుతల్లి వేషధారణలో విద్యార్థులు



టెక్కలి: రావివలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో అల్లూరి వేషధారి వేసిన విద్యార్థికి బహుమతులు అందజేస్తున్న డిప్యూటీ ఈవో పగడాలమ్మ



కాశీబుగ్గ: తెలుగుభాషకు కృషిచేసిన మహనీయుల చిత్రాలతో చినబడం పాఠశాల విద్యార్థులు



ఇచ్ఛాపురం రూరల్: తెలుగుతల్లి, గిడుగు చిత్రపటాలకు ధర్మపురం హైస్కూల్ విద్యార్థుల నివాళి



కంచిలి: గోకర్ణపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గిడుగు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కంచిలి: గోకర్ణపురంలో సంప్రదాయ పద్ధతిలో చీరలు ధరించిన విద్యార్థినులు



ఇచ్ఛాపురం రూరల్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పిరమిడ్ చేస్తున్న కొళిగాం హైస్కూల్ విద్యార్థులు



ఇచ్ఛాపురం రూరల్: కవుల వేషధారణలో అష్టావధానం చేస్తున్న స్వర్ణభారతి విద్యార్థులు

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు సంక్షేమం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- ఘనంగా కంచిలి మండల 'గడప గడపకూ మన ప్రభుత్వం' ముగింపు వేడుకలు



బెల్లుపడలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమం అందుతోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో కేసరపడ సచివాలయం పరిధి బెల్లుపడ గ్రామంలో మంగళవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం కంచిలి మండలంలోని 22 సచివాలయాల పరిధిలో పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేక్‌ను కట్‌చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరుతున్న లబ్ధిని వివరించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, ఈ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలలో తేడాను వివరించారు. అన్ని వర్గాలకు ఇలాగే అన్ని రకాల సంక్షేమ ఫలాలు, చక్కని పాలన అందాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేయాలని, దీనికోసం అంతా ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, స్థానిక సర్పంచ్ అయిదం హరిక్రిష్ణ, స్థానిక నేతలు కప్పల యుగంధర్, మెండ ప్రకాశరావు, దాలిబంధు, రంగాల శ్రీను, ఉప్పాడ రాజారెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, కొణపల సురేష్, యారడి ఆనంద్, గణప సింహాచలం పాల్గొన్నారు.

సంక్షేమాన్ని వివరిస్తూ..సమస్యలు తెలుసుకుంటూ..

- దంతలో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించిన సమన్వయకర్త దువ్వాడ వాణి



మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి దంత గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుత సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలని సూచించారు. దంత గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న సర్పంచ్ గొండు చాందిని, సచివాలయ సిబ్బందిని వాణి అభినందించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు తెలియజేయడంతోపాటు ఇప్పటివరకూ చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. గత ప్రభుత్వానికి.. ప్రస్తుత పాలనకు వ్యత్యాసాన్ని గమనించాలని ప్రజలను కోరారు. సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించి.. ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వాణి కుమార్తె డాక్టర్ హైందవి తల్లికి తోడుగా వచ్చి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, సర్పంచ్‌లు గొండు చాందిని, నూక సత్యరాజ్, సుంకరి జనార్దన, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, సనపల క్రిష్ణమూర్తి, ఆర్.శివారెడ్డి, అక్కురాడ సురేష్, తోట సింహాచలం, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచు, జేసీఎస్ ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, సింగూరు నారాయణరావు, పంచాయితీ, సచివాలయ కార్యదర్శులు కె.నరేష్, రొక్కం నరేష్, వీఆర్వో ఏకాసి పాల్గొన్నారు.

నందిగాం పాఠశాలకు క్రీడా ప్రతిభా అవార్డు



అవార్డు అందుకుంటున్న హరిబాబు, శ్రీనివాసరావు

నందిగాం: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అత్యుత్తమ క్రీడా ప్రతిభ చూపిన 130 పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవార్డులు ప్రకటించారు. దీనిలో భాగంగా జిల్లా కేంద్రం బాలికల పాఠశాల క్రీడా భవనంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిల్లాలో నాలుగవ స్థానంలో నిలిచిన నందిగాం ఉన్నతపాఠశాలకు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. దీనిలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యర్నాగుల హరిబాబు, ఫిజికల్ డైరెక్టర్ గజరాపు శ్రీనివసారావును డీఈవో వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఈవో జి.పగడాలమ్మ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఆలీఖాన్ సన్మానించి అవార్డును ప్రదానం చేశారు.

ఎస్ఎంసీ చైర్మన్‌గా చింతాడ

నందిగాం: దేవళభద్ర ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్‌గా చింతాడ శ్రీనివాసరావు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాలలో ఉన్న 3, 4, 5 తరగతులను గ్రామంలోని ఉన్నత పాఠశాలలో కలపడం.. కమిటీ సభ్యులు లేకపోవడంతో 1, 2 తరగతుల్లో చేరిన విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీ ఏర్పాటు అనివార్యమయింది.

మంచినీటి పథకానికి మరమ్మతులు

మందస: మందస పట్టణానికి మంచినీరు అందిస్తున్న రక్షిత మంచినీటి పథకం మంగళవారం మరమ్మతులకు గురైంది. విషయం తెలుసుకున్న సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, లక్ష్మణమూర్తి, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జి.ప్రసన్నకుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మెకానిక్‌లను రప్పించి, పాడైన పైపులకు మరమ్మతులు చేయించారు.

జూదరుల అరెస్టు

టెక్కలి రూరల్: గూడేం పంచాయతీ పరిధి సవర కిల్లి గ్రామ సమీపంలోని తోటలో పేకాట ఆడుతున్నరనే సమాచారంతో టెక్కలి ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో కలసి మంగళవారం సాయంత్రం దాడి చేశారు. ఈ సందర్భంగా పది మందిని అందుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.16,250 స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కొంతమంది పరారైనట్టు పేర్కొన్నారు.

దూగానపుట్టుగలో అభివృద్ధి పనులకు శ్రీకారం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సమన్వయకర్త సాయిరాజ్

కవిటి: మండలంలో నూతనంగా ఏర్పడిన దూగానపుట్టుగ పంచాయితీలో రూ.20.25 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతుండడం ఆనందదాయకమని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను బుధవారం చేశారు. జెడ్పీ చైపర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్ చొరవతో పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టడంపై సర్పంచ్ దూగాన భద్రాచలం ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాపరిషత్, పంచాయతీ, గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో మంచినీటిపథకాలు, సీసీరోడ్లు, సామాజిక భవనాల నిర్మాణాలకు భూమి పూజ, శంకుస్థాపనలు జరిగాయి. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, పలువురు సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

బెంతొరియాలకు న్యాయం చేయాలి



కొక్కిలిపుట్టుగ వాసులతో మాట్లాడుతున్న గుణవతి

కంచిలి: బెంతొరియాలకు న్యాయం చేయాలని అఖిలభారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా ప్రచార కమిటీ కన్వీనర్ సీపాన గుణవతి కోరారు. కొక్కిలిపుట్టుగ గ్రామంలో మంగళవారం పర్యటించి అక్కడ వారి స్థితిగతులను పరిశీలించారు. ఇచ్ఛాపురం నియోజకరవర్గంలో సుమారు 25 వేల మంది బెంతొరియా ప్రజలు నివసిస్తున్నారన్నారు. 1973 లో అప్పటి ప్రభుత్వం వీరిని ఎస్టీలుగా గుర్తించి కుల, నివాస ధ్రువీకరణ పత్రాలను జారీ చేసిందని, అవి 2003 వరకు కొనసాగాయని, తర్వాత కాలం నుంచి నిలిపి వేయడంతో ఆ సామాజిక వర్గం పిల్లలకు ఉన్నత విద్య, ఉద్యోగాలు రాకుండా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో బెంతొరియా పెద్దలు అనాధి దొళాయి, భగవాన్ బిసాయి, గంగాధర్‌సాహు, సేవతి సాహు పాల్గొన్నారు.

యువతకు ధ్యాన్‌చంద్ స్ఫూర్తి



కాశీబుగ్గ: పరుగుపోటీలు ప్రారంభిస్తున్న చైర్మన్ బి.గిరిబాబు



టెక్కలి రూరల్: స్పోర్ట్స్ డే అక్షర క్రమంలో కూర్చున్న విద్యార్థులు



వజ్రపుకొత్తూరు: బహుమతులతో గోవిందపురం పాఠశాల విద్యార్థులు

వజ్రపుకొత్తూరు రూరల్: భారత హాకీ క్రీడా లెజెండ్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో యువకులు క్రీడల్లో రాణించాలని పలువురు వక్తలు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బాతుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పలు పోటీలను నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అలాగే గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షుడు తామాడ సురేష్, యువకులు పాఠశాలకు వాలీబాల్ కిట్‌ను వితరణగా అందించారు. పాఠశాల హెచ్‌ఎం మీనాక్షి పాల్గొన్నారు.

- వజ్రపుకొత్తూరు: గ్రామీణ స్థాయి నుంచే ప్రపంచం మెచ్చిన క్రీడా కారులుగా ఎదగాలని గోవిందపురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె. హరిబాబు అన్నారు. క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్ పాల్గొన్నారు.
- ఇచ్ఛాపురం: ధ్యాన్‌చంద్ జయంతి కార్యక్రమాన్ని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, జోన్-1 వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కె.పద్మనాభంరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.
- కవిటి: ఇద్దివానిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల, కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బిగొనపపుట్టుగ ఉన్నత పాఠశాలల్లో జాతీయక్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు.
- టెక్కలి రూరల్: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్పోర్ట్స్ డే అక్షర క్రమంలో కూర్చున్నారు.
- కోటబొమ్మాళి: కేజీబీవీలో ధ్యాన్‌చంద్ జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ లక్ష్మీప్రశాంతి, పీఈటీ రమణమ్మ పాల్గొన్నారు.
- కాశీబుగ్గ: ఆట ద్వారా ప్రపంచ వ్యాప్తంగా జాతి భక్తిని చాటిన ధ్యాన్ చంద్ స్ఫూర్తి కిరణమని వక్తలు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాశీబుగ్గ, పలాస ఉన్నత పాఠశాలల్లో ధ్యాన్ చంద్ విగ్రహాలకు పూలమాలలను వేశారు. మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, వైస్ చైర్మన్ ఎం.సురేష్ పాల్గొన్నారు. పిల్లలకు ఆట పోటీలు నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాశీబుగ్గ: కేటీ రోడ్డు విస్తరణలో భాగంగా నూతన విద్యుత్ లైన్ వేస్తున్నందున బుధవారం ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సరఫరాను నిలిపి వేస్తున్నట్టు ఏఈ ఎం.మురళి తెలిపారు. కేటీ రోడ్డు, చేపల మార్కెట్, ఉదయపురం, పురుషోత్తపురం, సూదికొండ, శివాజీనగర్, సాయికాలనీ, వివేకానందకాలనీ ప్రాంతాలకు సరఫరా ఉండదు.

న్యాయవాదుల నిరసన

సోంపేట: విజయవాడలో న్యాయవాదులపై జరిగిన దాడులను ఖండిస్తూ సోంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం నిరసన తెలియజేశారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీర నాగభూషణం పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

వజ్రపుకొత్తూరు రూరల్: డోకులపాడు గ్రామానికి చెందిన కుంది శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మృతిని కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సాయంగా రూ. పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ మృతిని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు.